భారత స్వాతంత్ర్యం కోసం 1831 నవంబరు 19 వ తేదీన బ్రిటిష్ సైన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో అమరులు కోర్బ్రాణాన తితుమూర్ (వయ్యాద్ జిల్లా అలీ) స్మృతి చిహ్నంగా యీ నెల 13 వ తేదీన 24 పరగణాల జిల్లాలో బారాసత్ అరియాలో స్మృతి పీఠం స్థాపించబడ్డాయి. ఈ సందర్భంగా వందల, వేల సంఖ్యలో స్త్రీ పురుషులు, బాలురు, వృద్ధులు స్మృతి పీఠానికి శ్రద్ధాంజలి ఘటించేందుకై అక్కడికి వచ్చారు.

జాతీయ సమైక్యతా సంస్థల తరపున, కలకత్తా విశ్వవిద్యాలయ సైన్స్ కాన్సర్ డాక్టర్ సత్యేన్ సేన్ రాలేకపోయినందున, ప్రొఫెసర్ కాంతిమయిరే స్మృతి పీఠం స్థాపన అవిష్కరించారు. స్మృతిపీఠం పోరాట వివరాలను వివరించే పలకాన్ని స్థాపనకి యీ సందర్భంగానే కాంతిమయిరే ఆవిష్కరించారు. సందర్భాన్ని స్త్రీ పురుషులు స్మృతిపీఠం గౌరవార్థం గేయాలు పాడి, పువ్వులు జల్లారు. తితుమూర్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా యీ స్థాపనం జరిగింది.

భారత స్వాతంత్ర్య రజతోత్సవ కార్యక్రమం సందర్భంగా, కలకత్తా విశ్వవిద్యాలయ జాతీయ సమైక్యతా సమితి చొరవ తీసుకొని, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన స్థానిక కమిటీలను ఏర్పాటు చేసింది. తితుమూర్ ద్వితీయ వార్షికోత్సవం ఆ కార్యక్రమాలు సమాహారమే.

జాతీయ సమైక్యతా విద్యా కమిషన ఏర్పాటు చెయ్యాలని ప్రధానమంత్రి విన్నవించారు. కలకత్తా విశ్వవిద్యాలయ సైన్స్ కాన్సర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ సేన్ చైర్మన్గా, ప్రొఫెసర్ కాంతిమయిరే, ఆంధ్ర నాథ్ మిశ్రా, ఎం ఎల్. ఎ, సంయుక్త కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.

స్థానిక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రనాథ్ మిశ్రా అధ్యక్షత వహించారు.

తితుమూర్ ప్రారంభించిన పోరాటాన్ని మత సంబంధమైన పోరాటంగా చిత్రించడానికి సామ్రాజ్యవాద చరిత్రకారులు ప్రయత్నించారని, వాస్తవానికి బ్రిటిష్ వలస పెత్తందారులకు వ్యతిరేకంగా రైతాంగం చేసిన తిరుగుబాటే యీ పోరాటమని ప్రొఫెసర్ సరహారి కవిరాజ్ ప్రసంగిస్తూ చెప్పారు. ఈ పోరాటంలో ఒకవైపున హిందూ ముస్లిం పేద రైతాంగం పాల్గొనగా, రెండవ వైపున బ్రిటిష్ సామ్రాజ్య వాదులు, వారి తొత్తులైన స్థానిక జమీందారులు పాల్గొన్నారని చెప్పారు.

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మరుగున పడిపోయిన పుటలాన్ని పరిశోధన, అధ్యయనం జరపాలని, స్వాతంత్ర్యయోధుడు తితుమూర్ స్మారక చిహ్నంగా, వారిపేర అరియూర్ కళాశాల స్థాపనకు కృషి చేయాలని, మహలందపూర్ శ్రీ వేణ్వేషన్, వారిపేర అరియా చట్టుపట్ల గ్రామాలను కలిపి తితుమూర్నగర్ అని పేరు పెట్టాలని, ప్రతి సంవత్సరం తితుమూర్ వార్షికోత్సవం జరపాలని, యిందుకు కార్యక్రమాలు జాతీయ స్మారక కమిటీని ఏర్పరచాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమాన్ని అనుసరించి కలకత్తా విశ్వవిద్యాలయ సైన్స్ కాన్సర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ సేన్ చైర్మన్గా, ప్రొఫెసర్ కాంతిమయిరే, ఆంధ్ర నాథ్ మిశ్రా, ఎం ఎల్. ఎ, సంయుక్త కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.

ఖమ్మం తాలూకాలో రాజకీయ తరగతులు

8 కేంద్రాలలో 800 పార్టీ సభ్యులకుశిక్షణ

ఖమ్మం, డిసెంబరు 10

కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు రాజకీయ సైద్ధాంతిక శిక్షణ యివ్వేందుకు జిల్లాలో మొదటి దఫాగా వివిధ తాలూకాలలో 25 సెంటర్ల లోరాజకీయపాఠశాలలనిర్వహించివిజిల్లా సమితి కార్యవర్గం తీసుకున్న నిర్ణయంప్రకారంగా ఖమ్మంతాలూకాలో యీనెల 16 తేదీ నుండి 5 వ తేదీ వరకు 8 కేంద్రాలలో రాజకీయ తరగతులు నిర్వహించబడ్డాయి. మొత్తం 8 వందలమంది పార్టీ సభ్యులు, నూతనంగా సభ్యత్వం స్వీకరించిన సామాజికవర్గాల పాల్గొన్నారు.

కొణిజర్ల, తల్లికొత్త, కొదుమూరు, ప్రొద్దుటూరు, ఏదులాపురం కొమ్మనపల్లి, చిన్నవుడి, వేంకటాంధ్రపల్లి సెంటర్లలో జరిగిన తరగతులలో తత్వశాస్త్రం, అర్థశాస్త్రం రాజీయ సోషలిజంతోపాటుగా ప్రస్తుత కమ్యూనిస్టుపార్టీ చరిత్ర, నిర్మాణ పద్ధతులపైన శ్రీయుతులు పి. వాగేశ్వరరావు, రేళ్ళ చెన్నారెడ్డి, వి. సూర్యనారాయణ, అళ్ళగుడు ప్రభాదారావు ఉపాధ్యాయులుగా పనిచేశారు.

వివిధ కేంద్రాలలో రెండు రోజులపాటు జరిగిన ఈ తరగతులవలన పార్టీ సభ్యులు ప్రాథమికంగా రాజకీయ తర్కీదుఇచ్చి వారిని చైతన్యవంతులుగా చేశారు.

ఇలాగే జిల్లాలో యానెలాఖరుదాకా వివిధ తాలూకాలలో తరగతులు నడిపేందుకు కార్యక్రమం తీసుకున్నారు.

ఇంకా జిల్లాలో మిగిలివున్న మరో 25 కేంద్రాలలో రెండోదఫాగా క్లాసులు నడిపి మొత్తం 5 వేల మందికి శిక్షణ యివ్వేందుకు జిల్లా కమిటీ నిర్ణయించింది.

రాజకీయ, సైద్ధాంతిక పరిజ్ఞానం అవసరం

శ్రీ గిరి ప్రసాద్ ఉద్బోధ

ఖమ్మం, డిసెంబరు 8

కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు రాజకీయ, సైద్ధాంతిక పరిజ్ఞానం చాలా అవసరమని ఖమ్మం జిల్లా కొణిజర్ల గ్రామంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వల్లభనేని గిరిప్రసాదరావు ఉద్బోధించారు.

కొణిజర్ల లో రాజకీయ శిక్షణ కేంద్రాన్ని యీ నెల ఒకటో తేదీన శ్రీ గిరిప్రసాదరావు ప్రారంభించారు.

రాష్ట్రం మొత్తంపైన ఈనెలాఖరులోగా 10 వేల మంది పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ యివ్వాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

రాజకీయ, సైద్ధాంతిక శిక్షణావశ్యకత తమ వివరిస్తూ ఈనాడు మార్క్సిజాన్ని అంగీకరించిన అతరణలో దాన్ని అన్వయించడంలో పొరపాటు మార్గీకరణలు చేసే వారు కూడా లేకపోలేదు. అలాంటి వారిలో కూడా పోరాటాన్ని నడిపాల్సి వున్నదని శ్రీ గిరి ప్రసాద్ పేర్కొన్నారు.

మన దేశ పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించుకొనేందుకుగాను యీ లాంటి రాజకీయ శిక్షణ ఎంతైనా అవసరమన్నారు.

ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం

ఖమ్మం, డిసెంబరు 10

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం గతనెల 30 వ తేదీన పి. పి. సోమేష్‌బాబు అధ్యక్షతన పండితాపురం గ్రామంలో జరిగింది. తాలూకా పరిధిలోనుండి కౌన్సిల్ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. వాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి వెంకటపతి, జిల్లా కార్యవర్గపాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణగారలు సమావేశంలో పాల్గొని రిపోర్టు యిచ్చారు.

ప్రస్తుతంవున్న తాలూకా కమ్యూనిస్టు సమితిలో కొన్ని మార్పులుచేస్తూ రామన్న పార్టీ మహాసభ వరకు శ్రీ యం. సంగయ్య కన్వీనరుగాను, శ్రీ కె. అచ్యుతన్, శ్రీ పువ్వాడ సుధాకర్ సహాయ కులుగాను, 13 మంది సభ్యులతో ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

తాలూకాలో 3 వేలు వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం, ఒక వెయ్యి రైతుసంఘ సభ్యత్వం, 8 వందల యువజన సంఘ సభ్యత్వం, విద్యార్థి సంఘ సభ్యత్వం 150 చేర్చిందాలని నిర్ణయించారు. యీ సమావేశంలో యువజన, విద్యార్థి సభ్యులు కూడా పాల్గొన్నారు.

తొలుత కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త బొగ్గులి కార్మికుడు శ్రీ యూసం వీరయ్య, శ్రీ మల్లయ్యలింగం మృతిపట్ల సంతాప తీర్మానాన్ని గావించారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవం

—పెద్దాపురంలో

పెద్దాపురం, డిసెంబరు 10

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉపగ్రంథాలయంలో నవంబరు 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవం జరిగింది.

శ్రీ ముప్పన రామారావు కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

15 వ తేదీన శ్రీ దర్బా రాంషా అధ్యక్షతన సాహిత్యసభ జరిగింది. 'కావిదాసు కవిత్వం'గురించి శ్రీ బుజబుజ సూర్యప్రకాశం మాట్లాడారు.

వ్యాసరచన, వక్తృత్వం సామూహిక చర్యలు, క్విజ్ పోటీలు నిర్వహించారు.

16 వ తేదీనుండి 19 వ తేదీ వరకు సభల అంశాలపై సాహిత్యసభలు జరిగాయి 20 వ తేదీన జరిగిన సభలో పోటీలు దీప్పాటి సూర్యనారాయణ శ్రీ పి. పుల్లం నాయుడు బహుమతి ప్రదానం చేశారు.

అగ్నిప్రమాదాలు

తుని తాలూకాలో

పెద్దాపురం, డిసెంబర్ 9

తూర్పుగోదావరిజిల్లా తుని తాలూకా కోటనందూరు, కాకరపల్లి గ్రామాల్లో ఈనెల 4 వ తేదీన హోరు అగ్నిప్రమాదాలు సంభవించాయి. 174 కుటుంబాలు నిరాశ్రయులైనారు.

కాకరపల్లి గ్రామంలో 28 జాటాకులున్న కాలిపోయినవి. 47 కుటుంబాలు నిరాశ్రయులైనారు. కోటనందూరు గ్రామంలో 92 ఇళ్లు దగ్ధమైనవి. 127 కుటుంబాలు నిరాశ్రయులైనారు. కాకరపల్లి నుండి అగ్ని ఎగిరిపడి కోటనందూరులో ఈ అగ్నిప్రమాదం సంభవించింది.

పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ కె. యస్. రాజేంద్రరావు అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే యీ గ్రామాలకువెళ్ళి అగ్ని బాధితులను పరామర్శించారు. అగ్ని బాధితులకిస్తు తయారు చేయించి జిల్లాకలెక్టర్‌కు పంపించారు. జిల్లాకలెక్టర్ మొత్తం రు. 17,400 వెంటనే మంజూరుచేశారు. మొత్తం రెండు గ్రామాల అగ్నిబాధితులకు కుటుంబానికి రు. 100చొప్పున ఆర్. డి. ఓ తహసీల్దారు పంపకం చేశారు. అగ్ని బాధితులకు దుస్తులనుకూడా ఇచ్చుటకు నిర్ణయించారు.

ఈ అగ్ని ప్రమాదంలో శ్రీ పాలిక వైద్యుకు వస్త్ర కాలిపోయింది. వెంటనే ఆర్. డి. వో. తన జీపులో తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కుటుంబానికి రు. 100 యిచ్చారు. 4, 5 జాలిబిల్లో అగ్ని బాధితులకు భోజన వసతులాలు చేయించారు.

ఎన్.టి.సి.పై 'బాటా' ధ్వజం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ప్రపంచమంతా విస్తరించి కీర్తిమంతమైన బాటా కంపెనీ చెప్పులు ఎగుమతులన్నీ టిపి పేట్ (ప్రిఫరెంస్ కార్పొరేషన్) ద్వారా జరపాలన్న ప్రభుత్వవిధానంపైన విరుచుకుపడి దాన్ని సమ్మె చేయడానికి అన్నదే కత్తులు నూరడం ప్రారంభించింది.

చెప్పులు తయారీలో కృషిచేసేటట్లో బాటాదే పైచెయ్యి మంత్రివర్గ నిర్ణయాన్ని శ్రీ షహీద్ నేతలు చేశారు. ఈ షహీద్‌కు చెప్పులు ఎగుమతికో ఎటువంటిసంబంధంలేదుముదిలేదు. పూర్తిగా తయారుకాని చెప్పులను ఎగుమతి చేసుకునేవారు యీ షహీద్. ఈ తోళ్ళ వ్యాపారి తనకు సంబంధంలేని రంగానికి సంబంధించిన మంత్రివర్గ నిర్ణయాన్ని విరుచుకుపడ్డారు. ఇతని వెనుక నడిచేశక్తులు వేరే వున్నాయి

ఈ ఎగుమతుల నిర్ణయాన్ని వీరు కార్పించేందుకు 'బాటా' అస్త్రం తీవ్రంగా ప్రయత్నాలు మొదలుపెట్టింది.

నవంబర్ 30 వ బాటాకంపెనీకి చెందిన ఉన్నత స్థాయి అధికార ప్రతినిధివర్గంనిజిజ్ వాణిజ్య శాఖ మంత్రిని కలుసుకొని ఈ విషయం మనకంపెనీకి వర్తించకుండా, మిన హాయింపు యివ్వవలసిన అవసరాన్ని మంత్రికి సత్య చెప్పడానికి బాగా తంటాలు పడింది.

గప్పాలు

ఎగుమతుల్లో ఎక్కువ భాగం తమవే గనుక విదేశీమారక ద్రవ్యం తెగ సంపాదించి పెడుతున్నామని గప్పాలు కొడుతున్నారు. కాని అది ఎంతమాత్రమూ నిజం కాదు. ఎక్కువ భాగం ఇస్తామని ముందుకు వచ్చినా విదేశాల్లోని ఇతర కంపెనీలకు, వ్యక్తులకు తమ ఎగుమతులను ఇవ్వ విరాకరిస్తోంది బాటా కంపెనీ. ఆ దేశాల్లోని తన బ్రాంచులకు కాదుచౌకగా ఎగుమతులను అమ్ముతోంది అంటే మన కొచ్చే అదికవిదేశీమారకద్రవ్యాన్ని సైంధవుడిలా అడ్డుపడటం తప్ప అది మనకు ఒరిగిబెట్టిందేమీ లేదు.

బాటా ఏటా వాటంగుకోట్ల రూపాయలు విదేశాలకు చెప్పులను ఎగుమతి చేస్తోంది. ఈ ఎగుమతి గనుక ఎన్. టి. సి. (స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్) ద్వారా జరిగితే, తమ ఎగుమతులను నిర్వహించేందుకుగాను బాటాలు ఎన్. టి. సి కి కమిషన్ ఇవ్వవలసివస్తుంది. తన చెప్పుల ఎగుమతుల అభివృద్ధి కార్యక్రమాన్ని పొగిందజాలదని, చెప్పుల పరిశ్రమలో చిన్న పారిశ్రామికులకు ప్రోత్సాహం ఇవ్వడానికి, ఈ డిమ్పు ఎన్.టి.సి కి ఎంతైన ఉపయోగ పడుతుంది.

ఎవరీ అబ్రహాం?

విదేశవాణిజ్య శాఖామంత్రిని కలుసుకున్న వారిలో బాటాకంపెనీ కెనడా బ్రాంచి మేనేజింగ్ డైరెక్టరు ఈ అబ్రహాం అనే ఒకానొకవ్యక్తికున్నాడు ఈ అబ్రహాం అనేవ్యక్తిని గురించి తెలుసుకోవలసి వుంది. ఇతను పుట్టుకతో ఆంగ్లో ఇండియన్ కాని. భారతదేశం ఆయనకు పట్టలేదు. ఈదేశం పీడను ఎట్లాగో వదిలించుకుని కెనడా పౌరసత్వం స్వీకరించి పునీతుడైనాడు. ఆయన అక్కడి మంచీ చెక్కుడు కట్టుకుని వచ్చి బాటాలో ఎగుమతి వ్యాపారం పల్లె భారతదేశానికి ఎంత లాభమో మంత్రికి వివరించడానికి పూనుకున్నాడు. ఈ అబ్రహాం భారతదేశం నుండి వెళ్ళిన తర్వాత దేశంలో సంబంధాలు తెంచుకున్నాడు కాని, దేశంలో వివిధ రంగాల్లో ఎదుటివుండి గల వ్యక్తుల స్నేహాన్ని వదులుకోలేదు. మైత్రి అందుకే బాటా సామ్రాజ్యవాదిసేవ టామ్‌బాటా విదేశీ వాణిజ్యశాఖను ఒప్పించడానికి దాన్ని యోగించాడు. ఇతనితోబాటు బాటాకంపెనీ ఢిల్లీ మేనేజర్ శ్రీ జేవి ప్రసాద్‌కూడా వున్నాడు.

ఇంతవరకూ బాటాలు తమ ప్రయత్నాల్లో సఫలీకృతులు కాలేదని వార్తలు తెలుపుతున్నాయి. అయితే చివరికి సఫలీకృతులు కాగలరేమో? ఎవరు చెప్పగలరు?

1968 నుండీ యిలాంటి అనేక మంది ఎత్తుకాలు పన్నర్థ పంతంగా అడుకొట్టి గలుగుతున్న బాటాకిదొక లెక్కా?

కాళహస్తి తాలూకాలో తిరిగి భారీ వర్షాలు

కాళహస్తి, డిసెంబరు 9

కాళహస్తి తాలూకాలో తిరిగి మూడురోజుల క్రితం భారీవర్షాలు పడ్డాయి. వర్షం ముసి పడి ఉధృతంగా ప్రవహిస్తూ వుంది. గత నెలలో వచ్చిన తుపాను వలన యీ తాలూకాలో 20 చెరువులకు గండ్లు పడ్డాయి.

అయితే పి. డబ్ల్యు. డి. అధికారులు సత్వర చర్యలు తీసుకొన్నందున యీ వర్షాలతో తిరిగి చెరువులు నిండాయి. అంతకు తుపానుల వలన చాలా చెరువులు దెబ్బతిని మరమ్మతులకు ఎదురు చూస్తూ వున్నవి. అన్ని చెరువులను పెద్ద ఎత్తున మరమ్మతు చేయాలని వుంది ఇందుకుగాను రు. 17 లక్షలు అంచనా వేయబడింది. ఈ విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకుంటే 30 వేల ఎకరాల్లోని పంట నష్టం కాగలదు.

ప్రధాని పంచసూత్ర పథకం

తెనాలి వైద్యోద్యోగుల ఆమోదం

తెనాలి, డిసెంబర్ 9

తెనాలి సిడిఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం ప్రధానమంత్రి పంచసూత్ర పథకాన్ని ఆమోదించింది. ఈ సమావేశం యీ నెల 4 వ తేదీ జరిగింది. శ్రీ యం. యల్. ఎన్. రావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఈశ్వర భాంబళరావు ప్రసంగిస్తూ ముల్కీ సమస్యపై జరుగుతున్న ఐందోళన, ఆందోళనలు, వైద్యోద్యోగుల కర్తవ్యం గురించి వివరించారు.

సమైక్యతకు విఘ్నంగా జరిగే ఐందోళన ప్రదర్శనంలో పాల్గొనరాదని కూడా తీర్మానించారు.

తిరువూరు పట్టణ బైలరు మృతికి సంతాపం

తిరువూరు, డిసెంబరు 10

తిరువూరు పట్టణ పైలట్ యూనియన్ సభ్యుడు శ్రీ షేక్ అబ్బాస్ అలీ ఈనెల 6 వ తేదీ మృతి చెందినందుకు పట్టణ పైలట్ యూనియన్ సర్వసభ్యసమావేశం సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించింది.

శ్రీ షేక్ అబ్బాస్ అలీ మృతి వార్త తెలియగానే పైలట్ యూనియన్ సర్వసభ్యసమావేశం జరిగింది. సంతాప తీర్మానం ఆమోదించిన పైలట్ యూనియన్ సర్వసభ్య సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎ. జగన్నాథాచార్యులు అధ్యక్షత వహించారు.

గ్రామాల అగ్నిబాధితులకు

గ్రామాల అగ్నిబాధితులకు కుటుంబానికి రు, 100చొప్పున ఆర్. డి. ఓ తహసీల్దారు పంపకం చేశారు. అగ్ని బాధితులకు దుస్తులనుకూడా ఇచ్చుటకు నిర్ణయించారు.

ఈ అగ్ని ప్రమాదంలో శ్రీ పాలిక వైద్యుకు వస్త్ర కాలిపోయింది. వెంటనే ఆర్. డి. వో. తన జీపులో తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కుటుంబానికి రు. 100 యిచ్చారు. 4, 5 జాలిబిల్లో అగ్ని బాధితులకు భోజన వసతులాలు చేయించారు.

లేఖలు

ప్రగడకోటయ్య అవకాశవాదానికి అసలుకారణం

మహాశయా!

ముల్కీ సమస్యపై ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల్లో తలెత్తిన పేర్పాటు దోరణికి వంకపాలే చేసేవ కాంగ్రెసు నాయకుడు శ్రీ ప్రగడ కోటయ్య, ప్రధాని పంచసూత్ర పథకంపై చేసిన విమర్శ అయిన అవకాశవాదానికి నిదర్శనమైన కార్యాచరణగా వున్నది.

"ప్రధాని పంచసూత్ర పథకం సమైక్యతకు బదులు పేర్పాటు దోరణిని బలపర్చుతున్నదనీ, ఆంధ్రాభివృద్ధి కార్యక్రమాలు నిలుచుటకనీ వస్తుందనీ విమర్శిస్తూ శ్రీ ప్రగడ కోటయ్య చేసిన ప్రకటన, మాటగా అయిన ఏ ఖరిని చెప్పకుండా పరోక్షంగా పేర్పాటు దోరణిని సమర్థించే ప్రయత్నం చేసింది.

"చేసేవ సహకారోద్యమంలో ఆంధ్ర - హైకోర్టు, శ్రేంద్ర సంస్థలు విలీనీకరణద్వారా అన్ని రంగాలలో దాటు చేసేవ రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్ సమైక్యతను దూహించుకోవాలని జరిగిన ఆందోళనపట్ల శ్రీ కోటయ్య వైఖరి ఏమిటి? "రెండుదోపై బీలసుకుంటే నే ఆంధ్రలో విశేంద్రసంస్థకు తన గుత్తాధిపత్యం పోతుందనే భయంతో విలీనీకరణకు వ్యతిరేకిస్తూ వచ్చారు. అది "కాపాలి కోరే సమైక్యత" విదర్శ సమా; అలానే, మెనక జరిగిన కాకినాడ ప్రత్యేక రక్షణల కాలాలని దీమాలు చేస్తున్న శ్రీవారికి తెలంగాణా ప్రత్యేక రక్షణలపట్ల సమ్మతం దేనికి? శ్రీ వారి స్వగ్రామం విరుద్రాలలోనే స్విట్జర్లాండ్‌ను పతేవ సహకారంగావించిన మహోన్నతమైన సమైక్యతా పరిరక్షణా దృక్పథానికి ప్రతిబింబమా?"

దీనికి ఈ ప్రశ్నలకూ శ్రీ ప్రగడ వారి ప్లేటు పిరాయింపుల వైఖరికీ మధ్య పరిశీలనాత్మక దృక్పథం లేకుండా, కేవలం పర్సి అవకాశవాద రాజకీయ బాట మారుతున్నట్లు దోరపడగలదు. ఎందుచేతంటే, దీర్ఘదృష్టితో అయిన సమైక్యతను కోరుతూవుంటే, ఇందిరా గాంధి సంతసూత్ర పథకాన్ని ఆకర్షణాత్మక దృష్టితో పరిశీలించి సమైక్యతాపాదం శిఖరంలో చేరివుండేవాడు. కాని శ్రీవారు కాదు పరిశీలించి పేర్పాటువాదులకు ఆలంబనగా పడి, స్థిరత్వాన్ని కోల్పోయారు "తప్పుడి కెయ్యం...ప్రస్తుత కామాలలాగా తంతంగా రాబోయే ఆంధ్ర చేసేవ సహకార సంఘ ఎన్నికలలో, తన నాయకత్వ సమగ్రతను, ఆంధ్ర ప్రాంత ప్రతినిధుల అభిమానాన్ని చూరగొనే వ్యూహంతో ప్రత్యేక రాష్ట్ర పథకానికిమద్దతునిచ్చేందుకు సిద్ధం కావడం గమనార్హం!

ఇట్లు,
అల్లక శాకాద్యుత
ఆంధ్ర ప్రదేశ్ చేసేవ సంఘ
సంయుక్త కార్యదర్శి
అదివారపుపేట

ప్రత్యేకాంధ్రను కోరుతున్న దెవరు?

మహాశయా!

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆందోళనను ఎన్. జి. ఓ. లు, విద్యార్థులు ప్రారంభించారు. వారి ఆందోళన శాంతియుతంగానూ, అన్ని పార్టీల అందతోనూ సాగింది. కాని గత నెల 21 వ తేదీ తర్వాత ఆ ముల్కీ ఆందోళనను స్వతంత్ర పార్టీ, సిండికేటు, కాంగ్రెసులోని కొంత మంది భూస్వాములు, జనసంఘం వగైరా శక్తులు చేజిక్కించుకున్నాయి.

విద్యార్థులకు, ఉద్యోగులకు విపరీతంగా డబ్బుముట్టజెప్పి ప్రత్యేకరాష్ట్ర నినాదాన్ని పుంజుకొల్పుతున్నారు. ఆ తర్వాత జరిగినసభా వేదికపై సమైక్యత కొరకన్నట్టు చేసేకమ్యూనిస్టుపార్టీవారిని ఏలచుకుమనివేసింది.

అయితే యిట్టివి ప్రత్యేకవాదులఎత్తుగడలు, సామాన్యజనులలోగానీ, చేతివృత్తివారు, చిన్న వ్యాపారులలోగాని ఏమీ పని చేయడంలేదు.

ధరలు పెరిగి జీవించలేక ప్రజలు అవస్థలు పడుతూవుంటే దాన్నిగురించిమాట్లాడకుండా ఉండటాన్ని చాలామంది ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

బహిరంగ సభలలో ఉపన్యాసకులు చెప్పే మాటలు నిజానికి సంస్కరణలు, బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దుకు వ్యతిరేకించినవారే ఈ నా

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 11

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 11-12-72 నాటి టోకు ధరలు (క్వింటాల్‌నకు పంది రూపాయలు, పన్నులు మినహా).

ధాన్యం

	వెండ్లు	అక్కిబియ్యం
విజయవాడ	—	80.66

బియ్యం

విజయవాడ	147.00	124.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	150.00	228.00
రాజమండ్రి	—	—
గుంటూరు	—	—

	పెసలు	శనగలు
విజయవాడ	225.00	—
రాజమండ్రి	—	—
గుంటూరు	—	—

నేరుగ పప్పు

	పప్పు	నూనె
విజయవాడ	—	835.00
కరంజాల	270.10	500.00

బెల్లం

	1 వ రకం	2 వ రకం
అనకాపల్లి	166.00	157.50
తాడేపల్లిగూడెం	150.00	138

ధనియాలు

విజయవాడ	170.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
తుగ్గిరాల	—	—
కడప	280.00	—

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	—	—

ప్రత్తి

	కొత్తది	పాతది
ఆదోని	197.00	—
తాడూరు	—	—

వంటనూనె

	1 వ రకం,	2 వ రకం
విజయవాడ	190.00	160.00

కొబ్బరినూనెలు

(1000)	కొత్తది.	పాతది
విజయవాడ	500.00	600.00
పొలాచ్చి	500.00	575.00

వామపక్ష విచ్ఛిన్నానికి మార్క్సిస్టుపార్టీదే బాధ్యత

పార్వతీపురం బ్లాకు విమర్శ

కలకత్తా, డిసెంబరు 10

వామపక్ష రాజకీయపార్టీలు ఐక్యంగా మెలగలేక పోవటానికి కారణం మార్క్సిస్టుపార్టీ యేనని పార్వతీపురం బ్లాకు నేడు విమర్శించింది.

ఈ పార్టీ కార్యదర్శి శ్రీ అశోక్‌మోదక్ నేడు ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, మార్క్సిస్టుపార్టీ 1969 లో వామపక్ష సంఘటనను నిర్మించే యత్నం చేయటానికి బదులుగా తన ఆధిక్యతను కొనసాగించటానికి పార్టీ అవధ్య పూర్వణయం పురికొల్పిందని అన్నాడు.

గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావటానికికూడా పూర్తి బాధ్యత మార్క్సిస్టుపార్టీదేనని ఆయన అన్నాడు. గత ఎన్నికల్లో జరుగుతూ జరిగిందని ఆయన పునరుద్ఘాటించాడు.

రాష్ట్ర ప్రభుత్వ అహార, ఉద్యోగ విధానానికి వ్యతిరేకంగా తమపార్టీ ఆందోళన ప్రారంభిస్తుందని ఆయన ప్రకటించాడు. గరీబీహఠావో పేరుతో ప్రభుత్వం బూటకపు వాగ్దానాలు చేస్తున్నదనీ, ఎన్నికల వాగ్దానాలను భంగపరచిందనీ ఆయన అన్నాడు.

ముసలికివాడలు నిర్మూలన పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 10

దేశంలోని 8 ప్రధాన నగరాలలోగల 112 ముసికి వాడలను నిర్మూలించే నిమిత్తం కేంద్ర గృహ నిర్మాణశాఖ ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకానికి రు. 1.78 కోట్లు బడ్జెట్ అవుతుంది.

అహ్మదాబాద్, బెంగుళూరు, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, పూనా నగరాలలోని ముసికి వాడలకు ఈ పథకం క్రింద పారుగాలు కల్గించడం జరుగుతుంది.

కె. కె. షాతో యం. జి. ఆర్. భేటి

మద్రాసు, డిసెంబరు 10

అన్నా డి. యం. కె. నాయకులు శ్రీ యం. జి. రామచంద్రన్ నిన్న తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షాను కలుసుకున్నారు.

తిరువిరాన్‌పల్లిలో ఇటీవల జరిగిన పరిణామం గురించి శ్రీ రామచంద్రన్ గవర్నరుకు వివరించినట్లు తెలుస్తున్నది.

కె. పి. సి. సి అధ్యక్షులుగా విశ్వనాథన్ ఎన్నిక

కొచ్చిన్, డిసెంబరు 10

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ కె. కె. విశ్వనాథన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మూతనంగా ఎన్నికైన కె. పి. సి. సి. సభ్యుల జనరల్‌బాడీ సమావేశంలో నేడు దయం ఈ ఎన్నిక జరిగింది

కె. పి. సి. సి. ఉపాధ్యక్షులుగా శ్రీధరన్ రాజన్‌నాయర్ (యం. యల్. ఎ.), కోశాధికారిగా శ్రీ కె.పి.నూరుద్దీన్‌ఎన్నికయ్యారు.

కె. పి. సి. సి కార్యవర్గ సభ్యులు, ఎ ఐ. సి. సి. సభ్యుల జాబితాను తయారుచేసే అధికారాన్ని శ్రీయుతులు కె. కె. విశ్వనాథన్, కె. కరుణాకరన్‌లకు యిస్తూ యీ సమావేశం తీర్మానించింది.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించండి

తస్తూరిబాయి పేట యువజన మహాసభ పిలుపు

విజయవాడ, డిసెంబరు 10

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణకు ఎంతటి త్యాగానికైనా సిద్ధం కావాలని తస్తూరిబాయిపేట యువజన మహాసభ పిలుపునిచ్చింది.

కవిన ప్రగతిశీల కార్యక్రమాలను అడ్డుకొడుతూన్న నిధి అధికారి విరోధకులు, మితవాద రాజకీయ నాయకులు, భూస్వాములు సారథ్యం వహిస్తున్న ప్రత్యేకాంధ్ర ఆందోళనను తీవ్రంగా ప్రతిఘటించాలని మహాసభ ప్రకటించింది.

స్థానిక కోతనాథ్ గ్రంథాలయంవద్ద జరిగిన ఈ మహాసభకు శ్రీ ఏ. నరసింహారావు అధ్యక్షత వహించాడు. పట్టణ రిజర్వర్స్ యూనియన్ నాయకులు శ్రీ బెల్లపు శ్రీరాములు సభను ప్రారంభించాడు. యువ జనసంఘాల పాత్ర కార్యం గురించి ఆయన వివరించాడు.

కృష్ణాజిల్లా యువజనసమాఖ్య అధ్యక్షులు శ్రీ తంగిరాల రాధాకృష్ణ అఖిలభారతయువజన సమాఖ్య విధానం గురించి చెప్పాడు. అక్షరి, నిరుద్యోగం, దోపిడి, పీడనకు అతలాకుతలైన పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసి అందరికీ తిండి గుడ్డ వసతి కల్పించే సమసమాజ స్థాపనకై పాగెరోరాజులో ప్రతియువకుడూ ఒకసైనికుడు కావాలన్నారు. ఈ నెల చివరివారంలో హైదరాబాద్‌లో జరిగినున్న అఖిల భారత యువజన సమాఖ్య మహాసభకు విశాలాంధ్ర నిర్మాణం మహాసభ ముగింపు సందర్భంగా జరిగే ప్రదర్శనలో పెద్దఎత్తునపాల్గొనాలని శ్రీ రాధాకృష్ణకోరారు

ఈనెల 24 వ తేదీన జరిగే పట్టణ యువజన సమాఖ్య మహాసభను జయప్రదం చేయాలని పట్టణ యువజన సమాఖ్య కన్వీనర్ విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో యువజన సమాఖ్య కార్యకలాపాలు పెట్టడంతో, ఉత్సాహంతో పనిచేస్తున్నారని ఉత్సాహపడుతున్నారు.

రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంకావాలని కృష్ణా జిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ పిలుపిచ్చారు. 25 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో దేశంలో నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలను పెంచి పోషించారు. యువకులలోని తీవ్ర అసంతృప్తిని రెచ్చగొట్టి తమ ఎత్తుం గడుపుకోవడానికి కుట్ర, మత, ప్రాంతీయ ఉన్మాదులు చూస్తున్నారు. ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొడుతున్న స్వార్థపరవర్గాలకు తగిన గుణపాఠం చెప్పాలి అని శ్రీ వెంకట నారాయణ అన్నారు.

పట్టణ యువజన సమాఖ్య కమిటీ పక్షాన శ్రీ శేషారావు ప్రసంగిస్తూ ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకు నేడు మొనగాళ్ళుగా కలిసిన కొందరు గతంలో ఎన్నడూ పేద్రజల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

అనంతరం ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు కీర్తిశేషులైన విశ్వనాథం, మల్లయ్యలింగంలను మహాసభ జోహార్లర్పించింది. తెనాలి, అద్దంకి, ఒంగోలు, హైదరాబాద్‌లలో పోలీసు కాల్పులకు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.

అత్యధికంగా మొదిన జోహార్ సేల్స్ తగ్గించాలని డిమాండ్ చేసింది

తర్వాత క్రింది వారితో నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నికైంది.

గౌరవాధ్యక్షులు: పి. వంగీతరావు (అధ్యక్షులు) నిర్మల రవీంద్రబాబు (కార్యదర్శి) మాదెం రామారావు, వెంకటం ప్రసంగి, గిర్రజ కొండలరావు, పి. సుబ్బారావు, ప్రసాద్.

స్థానిక యువజన నాయకులు శ్రీ రెడ్డి శ్రీహరి పంపిన సమర్పణ చేశారు.

ప్రైవేటు ధాన్య వ్యాపారులపై అదుపు

కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు కేంద్ర వాయకుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 10

దొంగ నిల్వలను, బ్లాక్ మార్కెట్టును అరికట్టడానికి ప్రైవేటు వ్యాపారులతర్యలను నిర్దాక్షిణ్యంగా అరికట్టాలని నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు సమావేశంలో అనేకమంది ముఖ్య మంత్రులకు కేంద్ర నాయకులు చెప్పారు.

అవసరమైతే, కేరళలో మాదిరిగా ధాన్య సేకరణ లెవీ పద్ధతినికూడా ప్రవేశపెట్టవలసిందిగా వారిని కేంద్ర నాయకులు కోరారు.

'రాబీ సంట' ఉత్పత్తి పెరుగుదల, ఖరీఫ్ సంట ధాన్య సేకరణ లక్ష్యాలను పూర్తి కావించవలసిన అవసరతను వారు కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశంలో హెచ్చరించారు.

అహార పరిస్థితి, ధరపరిస్థితి సమీక్షించడానికై నిన్న ముఖ్యమంత్రుల అందర్నీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆహ్వానించారు.

అయితే, అమలుకున్నట్టు అహార ధాన్యాలపై వ్యాపారాన్ని జాతీయం జేయాలన్న అహ్మదాబాద్ తీర్మానాన్ని అమలు జరిపే విషయం ఆ ఉర్వల్లో ప్రస్తావనకే రాలేదని తెలుస్తోంది.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ తన్ను మిగిలిన వారు హాజరయ్యారు.

ఈ సమావేశానికి హాజరైన కేంద్రమంత్రుల్లో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ, శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, పక్రుద్దీన్‌అలీఅహ్మద్ పై. వి. రావన్ తదితరులున్నారు.

మైసూరు ప్రభుత్వం చే ధాన్య సేకరణ

బెంగుళూరు, డిసెంబరు 10

1,45 000 టన్నుల లెవీ ధాన్యాన్ని సేకరించనున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్‌అర్స్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

ఆహారధాన్యం దోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యవర్గం పునరుద్ఘాటించటాన్ని పత్రికా విలేకరులు ప్రస్తావించగా, కాంగ్రెస్ అధికారంలో గల అన్ని రాష్ట్రాలు యీ విధానాన్ని అమలుపరచాలని అన్నాడు.

ప్రస్తుతం అహార ధాన్యాల దోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని మైసూరు ప్రభుత్వం నిర్ణయించినప్పటికి లెవీ ధాన్యాన్ని సేకరించటం కొనసాగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షునితో విభేదాలు

విధాన సమస్యలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. హెచ్. రంగారెడ్డి, మరి మధ్య విభేదాలున్నవి యన్న వార్తలు యథార్థం కాదని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి, తనమధ్య విభేదాలు వున్నాయని శ్రీ కె. హెచ్. రంగారెడ్డి తమకు ఫిర్యాదు చేయలేదని పత్రికావిలేకరుల సమావేశంలో హాజరైన కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చెప్పారు.

శ్రీ దీక్షిత్ ఢిల్లీ వెళ్ళిన తర్వాత ప్రధాన నాదన్ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలకు సంబంధించిన సమస్యలపై వారు చర్చలు జరిపినట్లు బహిర్గతమవుతున్నది.

ఢిల్లీ విశ్వవిద్యాలయం మూత

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ఢిల్లీ విశ్వవిద్యాలయం తిరిగి ప్రకటించే వరకూ నిరవధికంగా మూసివేయబడింది. ఈ విషయం విశ్వవిద్యాలయాధికారులు నేడొక అధికారప్రకటనలో తెలియజేస్తూ తెలిపారు.

పథకం అమలుకు చట్టం

(1 వ పేజీ తరువాయి)

నన్ను కలుసుకున్నారు. అయితే తన్నింద టానికి సమయం లేక లేదు" అని అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో వున్న ఆంధ్ర కుటుంబాలను కొందరు బెదిరిస్తున్నట్లు, వర్తమానాలు వెళ్ళిపోతూనూ బెదిరింపులు చేస్తున్నట్లు వస్తున్న వార్తలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకురాగా అలాంటి సంఘటనలు జరిగినట్లు ప్రభుత్వానికి వార్త అందినప్పుడు వెంటనే తర్యలు తీసుకొనడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు

భద్రత వుండుందన్న విశ్వాసం ఆంధ్ర కుటుంబాలలో కలగటానికి ప్రతితర్య తీసుకొనటం జరగగలదని చెప్పారు.

ఇలాంటి సంఘటనలవల్ల జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు రాత్రుగూడా తరతో వుండుతున్నారని, అవసరమైన రీతి చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు.

ఆంధ్ర కుటుంబాలు వున్న వీధులలో అవసరమైనచోట్ల గాడులను వుంచినట్లు ఆయన చెప్పారు.

శ్రీ రావు ఢిల్లీ నుండి తిరిగి రాగానే తమ నివాస గృహంపద్ద వున్న మంత్రివర్గ సహచరులతో సంప్రదింపులు జరిపారు.

రాష్ట్ర కాంగ్రెస్, భద్రతల పరిస్థితిగూర్చి ప్రభుత్వ, పోలీసు అధికారుల నుండి తెలుసుకున్నారు.

ముల్కీ వ్యతిరేక నిరాహారదీక్షలు

పోంపేట, డిసెంబరు 11

ముల్కీ నిబంధనలను వ్యతిరేకంగా ఈ నెల 10 వ తేదీన యిక్కడ విద్యార్థులు 17 వ దినం రిలే నిరాహారదీక్షలు పాల్గొన్నది.

ఇందులో జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ హైస్కూళ్ళ విద్యార్థులు పాల్గొన్నారు.

కంచిలిలో

కంచిలిలో ముల్కీ నిబంధనలను వ్యతిరేకంగా ఈ నెల 10 వ విద్యార్థుల రిలే దీక్ష 10 రోజు నిరాహారదీక్షలో పాల్గొన్నది.

"ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడాలట"

ప్రగడ కోటయ్య ప్రభృతులు

విజయవాడ, డిసెంబరు 10

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు వేర్వేరు రాష్ట్రాలుగా ఏర్పడాలని నేడిక్కడ జరిగిన ఒక సమావేశం తీర్మానించింది.

శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతన యీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో శ్రీయుతులు యర్లపాటి వెంకటాచారి, టి. వి. ఎస్ తలపతి రావు, కె. కోటయ్య, పి. రామగోపాలనాయుడు, హెచ్ ఆర్. కామేశ్వరావు, డాక్టర్ తుంబిమోళ, ఎనుపులేటి, కోపేశ్వరరావు, జి వాగేశ్వరరావు, ఎం. జగన్నాథరావు, వి. పి. సుందరరావు 'సర్లా కోటి సూర్య ప్రకాశరావు, పై. వెంకటేశ్వరరావు, పి. ఎ చౌదరి ప్రభృతులు హాజరయ్యారు.

ఎన్. జి. ఓల సమ్మె

విజయవాడ, డిసెంబరు 8

కృష్ణాజిల్లా నూజివీడులో ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ ఎన్. జి. ఓలు సమ్మె జరిపారు

మచిలీపట్నంలో ఎన్. జి ఓలు సమ్మె జరిపారు. జిల్లాకలెక్టర్ కార్యాలయం, కాలూకాసీసు మూసివేయబడినాయి. మునిసిపల్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు

ఏలూరులో ఎన్. జి. ఓలు, 4 వ తరగతి ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నందిందిన దివిసీమలో పని చేసే దాదాపు 242 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన లేదు అ కాలల్లో పనిచేసే 40 మంది అటెండరుకూడా సమ్మెలో పాల్గొనలేదు

సోంపేటలో విద్యార్థులు ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. నిరసనగానూ ఈ నెల 9 వ తేదీన బంద్ జరిగింది. బహిరంగ విద్యార్థులు ఊరేగింపు జరిపారు.

తాడికొండ పంచాయతీ తీర్మానం

రాష్ట్ర సమైక్యతా పరిధిలో ముల్కీ సమస్యకు పరిష్కారాన్ని ప్రభుత్వం కనుగొనాలని కోరుతూ అమలాపురంలోని తాడికొండ పంచాయతీ ఈ నెల 5 వ తేదీన తీర్మానించింది

ఈనెల 12 న సమ్మెలో పాల్గొనరాదని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 10

తెలంగాణాప్రాంతంలో ఈ నెల 12 న జరిగే సమ్మెలో పాలొనరాదనిఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి రామచందర్ నేడిక్కడ తమ యూనియన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా యన్. జి. వోల సంయుక్త కార్యాచరణ కమిటీ సమ్మెకు పిలుపు ఇచ్చింది.

డాక్టర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ కూడా సమ్మెలో పాల్గొనరాదని నేడిక్కడ నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ సబార్డినేట్స్ అసోసియేషన్ నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపి ఈ నెల 12 వ జరిగే సమ్మెలో పాల్గొనరాదని వుద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

డిసెంబర్ 7 న బంద్‌లో పాల్గొనని ఆళ్ళగడ్డ ఉద్యోగులు

ఆళ్ళగడ్డ, డిసెంబరు 12

డిసెంబర్ 7 వ జరిగిన సమ్మెలో ఉద్యోగులు నూటికి నూరుమంది పాల్గొనలేదని ఆళ్ళగడ్డ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, నందంయితీ ఉప సర్పంచ్ అయిన శ్రీ టి. బాలసుబ్బయ్య ప్రకటిస్తున్నారు. కోర్టులోని, కాలూకాసీసులోని ఉద్యోగులు ఇరవై ఆఫీసులలోని ఉద్యోగులు కొందరు సమ్మెలో పాల్గొనలేదు.

మొత్తం గజిటెడ్ ఆఫీసర్లు 14 మంది నిరసన హాజరయ్యారు. 219 మంది ఎన్. జి. వోల్లో 90 మంది హాజరయ్యారు. నాలుగవ తరగతి ఉద్యోగులు 47 మందికి 34 మంది పనుల్లోకి హాజరయ్యారు.

తిరుపతిలో సమైక్య మహాసభ

తిరుపతి, డిసెంబరు 10

ఇటీవల తిరుపతిలో సమైక్య ఆంధ్ర ప్రదేశ్ యువజన, విద్యార్థి మహాసభ ఏర్పాటైంది.

కడపజిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పోరం కన్వీనర్ డాక్టర్ సి. వి. భద్రయ్య మహాసభ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.

ముల్కీ సమస్య పరిష్కారానికి ప్రధాని చూపించిన సరళత్వం పరైన మార్గమని, రాష్ట్ర విచ్ఛిత్తికై విద్వేషాలు రెచ్చగొడుతున్న అభివృద్ధివిరోధక, స్వార్థపర వర్గాల పట్ల విద్యార్థులు,యువకులు వదరాదని శ్రీ భద్రయ్య పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 7 న బంద్‌లో పాల్గొనని ఆళ్ళగడ్డ ఉద్యోగులు

ఆళ్ళగడ్డ, డిసెంబరు 12

డిసెంబర్ 7 వ జరిగిన సమ్మెలో ఉద్యోగులు నూటికి నూరుమంది పాల్గొనలేదని ఆళ్ళగడ్డ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, నందంయితీ ఉప సర్పంచ్ అయిన శ్రీ టి. బాలసుబ్బయ్య ప్రకటిస్తున్నారు. కోర్టులోని, కాలూకాసీసులోని ఉద్యోగులు ఇరవై ఆఫీసులలోని ఉద్యోగులు కొందరు సమ్మెలో పాల్గొనలేదు.

మొత్తం గజిటెడ్ ఆఫీసర్లు 14 మంది నిరసన హాజరయ్యారు. 219 మంది ఎన్. జి. వోల్లో 90 మంది హాజరయ్యారు. నాలుగవ తరగతి ఉద్యోగులు 47 మందికి 34 మంది పనుల్లోకి హాజరయ్యారు.

ఎం.సి.సి.చే వికెట్ నష్టానికి 130 పరుగులు

ఇండోర్, డిసెంబరు 11

ఇక్కడ యం. సి. సి. సెంట్రల్‌జోన్ మధ్య జరుగుతున్న మూడు రోజుల మాచ్ ఆరో రోజున నేటి లంచ్ విరామ సమయానికి యం. సి. సి. ఒక వికెట్ నష్టానికి 130 పరుగులు చేసింది.

సెంట్రల్ జోన్‌వారు కెప్టెన్‌గా తమ ఆనారోగ్యం దృష్ట్యా నేడు బౌలింగ్ చేయలేక పోయారు.

దెవన్, ఫ్లెర్ల సమయానికి బ్యాట్ చేశారు.

ఫ్లెర్ 52 పరుగులతోను, దెవన్ 29 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

తాలివార్తలు

ఇండోర్, డిసెంబరు 10

సోంద్రమురడలం, యూ. సి. సి. జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్‌పోటీలో రెండవరోజు నేడు ఆటముగిసే సమయానికి యం. సి. సి జట్టు వికెట్ నష్టంలేకుండా 13 పరుగులు చేసింది.

అంతకుముందు సెంట్రల్ మండలం జట్టు కెప్టెన్ హనుమంతసింగ్ మొదటిఇన్నింగ్స్‌ను 3 వికెట్లనష్టానికి 226 పరుగులకు డిక్లేర్ చేశాడు. కేంద్ర మండలం జట్టులోని పేస్ బౌలరుగాడు నరేమ్‌దువాని బ్రహ్మాండంగా ఆడి 118 నిమిషాలలో 81 పరుగులు చేశాడు. సూర్యవీరసింగ్ 268 నిమిషాలలో 102 పరుగులు చేశాడు.

నిన్న యం. సి. సి జట్టు తన మొదటి ఇన్నింగ్‌లో 9 వికెట్లకు 261 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

రైల్వేలకు స్వంత విద్యుత్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

రైల్వే పనులకు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడకుండా వుండేందుకు త్వరలో రైల్వేలు స్వంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పసికురేషి నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ కె పి. పాండా తదితరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈవిషయం ప్రస్తుతం పరిశీలనలో వున్నదన్నారు. ప్రణాళిక సంఘం అనుమతి లభించిన తరువాతనే విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు విషయాలు రూపొందిస్తామన్నారు.

యాదు భారతదేశంలో తరచు విద్యుత్ కోత విధించబడుతుండటం వల్ల విద్యుదీకరణ చేయబడిన మార్గంలో జాగ్రత్త రవాణాకు తరచు యిబ్బంది ఏర్పడుతున్నదన్నారు.

సాంకేతిక శాస్త్రం

రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

అంతర్జాతీయ సాంకేతిక మూర్చిడి పదప్పులో ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి అభివృద్ధి చెందిన దేశాలకూ, వర్ధమాన దేశాలకు మధ్య సాంకేతిక జ్ఞానంలో ఉన్న అంతరాన్ని రూపుమాపవలసిందిగా పిలుపునిచ్చారు.

సాంకేతిక రంగంలోనూ, సాంకేతిక మూర్చిడి రంగంలోనూ విప్లవం కొనిరావాలని ఆయన అన్నారు.

భారతదేశం, ఐ. రా. సం అధ్వర్యాన జరుగుతున్న మూడు రోజుల పదప్పులో 37 దేశాలనుండి ప్రతినిధులూ, పరిశీలకులూ హాజరయ్యారు. ఈ పదప్పు అభివృద్ధిచెందుతున్న దేశాలమధ్య సాంకేతికసహకారమూ, అది తమ దేశాల మధ్య గాత్ర పరిశోధనలో అమ్మడి కృషికి అవకాశాలను గురించి ఈ పదప్పు చర్చిస్తుంది.

జాతీయస్థాయిలో ప్రతి దేశపరిధి కొన్ని నిర్దిష్ట లక్ష్యాల సంతుకొని పనిచేయాలని, నిర్దిష్ట కాల పరిమితిలో పథకాల క్రింద పని చేయాలని ప్రధానికా మంత్రి శ్రీ పి. మహాలక్ష్మణ్యం ప్రసంగిస్తూ అన్నారు.

వర్తమాన దేశాలన్నీ అంతర్జాతీయ స్థాయిలో ఒక పథకం ప్రకారం ఏకోన్ముఖ పనులు సాగించాలనీ, సాంకేతిక మూర్చిడికయే ఖర్చును ఉత్పాదిగా, సమానంగా భరించాలనీ ఆయన సూచించాడు.

'యునిడో' ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డా. పి. హెచ్. రహమాన్ కూడా ప్రసంగించాడు.

గుర్తింపు ముందు ముజిబ్‌తో చర్చలు

న్యూయార్కు, డిసెంబర్ 11

స్వాతంత్ర్యం పొందిన బంగ్లాదేశ్‌ను గుర్తించే ముందు ప్రధానమంత్రి ముజిబుర్ రహ్మాన్‌ను తాను తప్పకుండా కలుసుకొనాలని పాకిస్తాన్ అధ్యక్షులు భుట్టో చెప్పారు.

విదేశీ అప్పులు, అప్పులు, చెల్లింపులు మొదలయిన సమస్యలతోపాటు రెండుదేశాల మధ్య సంబంధాలపై ముజిబ్‌తో చర్చిస్తానని భుట్టో అన్నారు.

న్యూస్‌వీక్ మ్యాగజైన్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌ను గుర్తిస్తానని చెప్పారు పాకిస్తాన్ విషయాలు తిరస్కరించాడు.

ఢాకాలో 30 వేలమంది ప్రజల ప్రదర్శన

బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన

ఢాకా, డిసెంబరు 10

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో నేడు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 30 వేల మంది ప్రజాసమితి ప్రదర్శన జరిపారని యూ. యన్. ఐ తెలిపింది.

దేశంలో వివిధ ప్రాంతాలనుండి ప్రజలు వేట సామాన్యం దారిద్ర్యకమైన రెవోల్టు మైదానాలకు చేరుకున్నారు. అనంతరం రాజధాని వీధులగుండా అరుగుసిశాలు, బ్యానర్లు చేబూనిన ప్రజాసమితి దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలిచ్చారు.

విద్యావసర సన్నువులందరిని అరికట్టాలనీ రాజ్యాంగ నిర్మాణసభలో అనుమతివలయిన పత్రాలపై నిర్ధారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం ప్రదర్శన పల్టాన్ మైదానానికు చేరుకుంది. అక్కడజరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు మోనీసింగ్ ప్రసంగించాడు

అధికారపార్టీలో పాతుకుపోయిన ఫ్యూడల్ పెట్టుబడిదారీ వర్గాలను అణచి తీవ్రంగా విమర్శించాడు. ప్రజల పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న కనీస తర్యలనవి భగ్నంచేయడానికి వారు యత్నిస్తున్నారని మోనీసింగ్ అన్నాడు.

బంగ్లాదేశ్ విముక్తి తర్వాత కమ్యూనిస్టు పార్టీ బాయకత్వాన రాంధారిలో యింత పెద్ద ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ జరగడం ఇదే ప్రథమం. 20 సంవత్సరాలుగా పాకిస్తాన్‌లోని సైనిక ప్రభుత్వాలు కమ్యూనిస్టు పార్టీని నిషేధించాయి. విముక్తి అనంతరం పార్టీ పై నిషేధం తొలగిస్తే నిషేధం పాలకులకు బదిలిమే.

భారత వాణిజ్య అభివృద్ధి సంస్థకు ఆర్డర్లు

"ఆసియా 72" లో

న్యూఢిల్లీ, డిసెంబరు 10

"ఆసియా 72" అంతర్జాతీయ ప్రదర్శన ప్రారంభమైన నాటినుండి ఇంతవరకు భారత వాణిజ్య అభివృద్ధి సంస్థకు మొత్తం 2,512 కొత్తఆర్డర్లూ అందినట్లు సంపాదించింది.

గత కొద్దిరోజులలో రు. 30 లక్షల విలువగల జాబితా, పీ బాక్సు వస్తువులఎగుమతికి సంబంధించి ఆర్డర్లను బుక్ చేసినట్లు అభివృద్ధి సంస్థ ప్రతినిధి తెలిపారు.

మరో రు 1.60 కోటి విలువగల సైకిళ్ల విడిభాగాలకు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితరాల ఎగుమతుకు సంబంధించి సంప్రదింపులు జరుగుతున్నాయి

పాకిస్తాన్‌కు భారత్ లొంగిపోయిందట

వాజ్‌పాయ్ ఉవాచ

లక్నో, డిసెంబర్ 10

లాహోర్ పాక్ సమస్యపై భారతదేశం పాకిస్తాన్‌కు "పూర్తిగా లొంగిపోయిందా" అని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్ నేడిక్కడ అన్నారు.

శాంతానికి బదులు మతోన్మాదాన్ని మనం పెంచిపోషించాలి వుచ్చుకున్నామని ఆయన పత్రికలవారితో అన్నారు. లాహోర్ పాక్ సమస్యను "ఇచ్చిపుచ్చుకునే" ధోరణిలో పరిష్కరించు కోవాలన్న పాక్ అధ్యక్షులు భుట్టో మాటనెగ్గించుకున్నారు.

భారత్‌తో "మరో యుద్ధం రెచ్చగొట్టడానికి" పాక్ ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపిస్తున్నారు.

పత్రికా గోష్ఠి అనంతరం జరిగిన సభలో ఆయనకు నగరజనసంఘం వారు రు. 47000 నిధి య

Tenby Pilot

సర్ఫేస్ మరియు ఫ్లష్ సేంజ్ ఎక్సెసరీస్ నాణ్యతలోను, మన్నికలోను

70 సంవత్సరాలకుపైగా అంతర్జాతీయంగా పేరుపొందినవి

టెన్బీ డీలర్లు

మీ సేవకు సంసిద్ధులు

అమెరికా నౌకలో అగ్నిప్రమాదం

నందలాది ప్రత్తి బేళ్ళు దగ్ధం

బొంబాయి, డిసెంబరు 10

ఇండియా డాక్‌లోని అమెరికా నౌక ప్రెసిడెంట్ హార్డింగ్‌లో నేటి మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో నందలాది ప్రత్తిబేళ్ళు దగ్ధమైపోయాయి. తరువాత మండి ఇటీవలనెయినౌక ఒక్కసారికి వచ్చింది. రేపు అమెరికాకు బయలుదేరవలసున్నది.

అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పివేశాయి. ఎవరూ గాయపడలేదు.

సోషలిస్టు దేశాలతో వజ్రాల వ్యాపారం

— రాక్యన్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 10

సోషలిస్టు దేశాల నుండి తూర్పు యూరప్ దేశాల నుండి సానపట్టని వజ్రాలను దిగుమతి చేసుకొనే ద్వైపక్ష ఒప్పందాలను కుదుర్చుకోవాలని ప్రభుత్వానికి వజ్రాల ఎగుమతి అభివృద్ధి సంఘం సూచన చేసింది.

ఈ ఒప్పందం కుదిరినచో సానపట్టని వజ్రాల సరఫరాకొరకు లండన్‌లోని డైమండ్ ట్రేడింగ్ కంపెనీపై ఆధారపడవలసిన అవసరం వుండదని సంఘపు చైర్మన్ శ్రీ జె. ఎఫ్. రాక్యన్ నేడు యు. ఎస్. ఐ విలేకరికి తెలిపారు.

ఈ కంపెనీకి ప్రపంచంలోని 80 శాతం వజ్రాల వ్యాపారంపై గుత్తాధిపత్యం వుంది.

ముడి వజ్రాలను దిగుమతి చేసుకొని వాటిని సానపట్టి ఫారన్ ఎగుమతి చేస్తున్నదని, వజ్రాలను పోలిషుట్, సూన, సీరా లియోన్, బెకెల్, నెదర్లాండ్ తయారు చేస్తున్నాయని. అక్కడనుండి సానపట్టని వజ్రాలను దిగుమతి చేసుకొన్న పక్షంలో లండన్ కంపెనీపై ఆధారపడవలసిన అవసరముండదని ఆయన అన్నారు.

సోషలిస్టు దేశాలలో వీరి మార్కెటును అన్వేషించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుండి వజ్రాలు, రాజస్థాన్‌నుండి పచ్చలు పెద్దఎత్తున లభ్యమయ్యే అవకాశాలను పరిశీలించాలని ఆయన అన్నారు.

ఈ దశాబ్దాంతంనాటికి రు. 20 కోట్ల పట్టు ఎగుమతులు

సిల్కుబోర్డు అధ్యక్షుని ప్రకటన

రాంచీ, డిసెంబర్ 11

సిల్కు ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం 1971-72 లో రు. 7.47 కోట్లు సమ్మిళితమైనదనీ, 1978-79 నాటికి అంటే ఈ దశాబ్దాంతం నాటికి రు. 20 కోట్లకు పెరగగలదని కేంద్ర సిల్కుబోర్డు అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. ఉల్లాల్ ప్రకటించారు. సంతర్పణ (సరాసరి కొంటలకు) ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి 2,250 టన్నుల నుండి, 3,850 టన్నులకు పెరగగలదని ఆయన అన్నారు.

ఈ సంతర్పణ (సరాసరి) మల్బరీ పట్టు, ఇతర రకాల పట్టు ఉత్పత్తుల పెంపకానికి రు. 25 కోట్లు అదనంగా పెట్టుబడి పెంచడం జరుగుతోందని ఆయన చెప్పారు. 25 కోట్లలోను రు. 2 కోట్లు కేంద్ర ప్రాజెక్టులకూ, రు. 8 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకూ ఖర్చు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

1980 నాటి మార్కెట్‌ను గురించి వివరిస్తూ ఎస్ ఏ ధో అందనా (సరాసరం ముడి సిల్కు గిరాకీ 48 001 టన్నులకు పెరగగలదని బోర్డు అధ్యక్షులు శ్రీ ఉల్లాల్ తెలిపారు.

అభివృద్ధి చెందిన దేశాల్లో నిరుద్యోగం కూడా 27,630 టన్నుల నుండి 32,480 టన్నులకు పెరగగలదని శ్రీ ఉల్లాల్ తెలిపారు. వర్తమాన దేశాల్లో ఈ నిరుద్యోగం 4,104 నుండి 6,783 టన్నులకు పెరుగుతుంది.

సర్దుబాటుదేశాల్లో సిల్కు ఉత్పత్తులు గణనీయంగా అంటే 1968 నాటికి 43,158 నుండి, 20,819 టన్నులకు తగ్గిపోవడంవల్ల, రారత్‌కు పట్టు ఉత్పత్తులను పెంచుకోవడానికి, విదేశీ మారకద్రవ్యం సంపాదించడానికి అపార అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

చైనా, దక్షిణకొరియాలు మాత్రమే ప్రపంచ మార్కెట్‌లో మన ప్రధాన పోటీదారులని ఎస్. ఎ. ఖో. వరిశీలనలు తెలియజేస్తున్నాయి. తన ముడి సిల్కు ఉత్పత్తిని 10,200 టన్నుల నుండి 1980 నాటికి 16,000 టన్నులకు పెంచుకోవాలని చైనా ప్రయత్నిస్తోంది.

దక్షిణకొరియా 2,816 నుండి 1980 నాటికి 6,000 టన్నులకు పెంచుకోవడానికి దక్షిణ కొరియా ప్రయత్నిస్తోంది అని శ్రీ ఉల్లాల్ తెలియజేశారు.

ఒకవేళ ఈ రెండు దేశాలూ తమ లక్ష్యాలను చేరుకొన్నప్పటికి ప్రపంచ మార్కెట్‌లో ఎట్టి కొరత యింకా ఉండబోదని వుంటుంది

ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ యూనియన్ ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 9

హైదరాబాదు ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నది. హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పేర ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నది.

ఈ యూనియన్ ఎ. ఐ. టి. యు సి కి అనుబంధించబడి రిజిస్టరు చేయబడింది. ఈ వెంకట రేపేస శ్రీ ఎ. నాగేశ్వరరావు అధ్యక్షతన బాలానగర్ చౌరాస్తాలో సమావేశం జరుపుకున్నది. ఈ సమావేశంలో శ్రీయుతులు పాండురంగం, అమర్‌యార్ ఖాన్‌లు కూడా ప్రసంగించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు నందనమర్పణ చేశారు.

ఈ యూనియన్ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీ కె. ఎస్. మహేంద్ర (అధ్యక్షులు), శ్రీ ఏ. నాగేశ్వరరావు (వీరు ఎస్ ఎస్ ఎస్ రెండు) శ్రీ ఎ. రామమోహన్‌రావు (ఉపాధ్యక్షులు), శ్రీ పూర్ణచంద్రరావు (సహాయ కార్యదర్శి), శ్రీ జి. ఎస్. మోహన్ రావు (సంయుక్త కార్యదర్శి) శ్రీ హెచ్. డేవిడ్ (ఆర్గనైజింగ్ కార్యదర్శి) శ్రీ అనిలకుమారి నిజాంఖాన్ (కోశాధికారి)

నూతన కరువు భత్య సూత్రం

మహారాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్

బొంబాయి, డిసెంబరు 10

పెరుగుతున్న జీవన వ్యయమునకు తగినంగా కరువుభత్యం పెరిగే నూతన కరువుభత్య సూత్రాన్ని ప్రకటించాలని మహారాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల కార్యవర్గం నేడు డిమాండ్ చేసింది.

నూతన కరువుభత్యసూత్రం ప్రకటించే సమస్యపై ఒక నిర్ణయం తీసుకొనేలోగా, కాస్మాటిక్ సహాయాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఒక అర్డినెన్సును మంజూరు చేయాలని కార్యవర్గం డిమాండు చేసింది.

సత్వరమే యాజమాన్య వికేంద్రీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సమస్యలపట్ల కార్యవర్గం విమర్శించింది.

పత్రిక స్వేచ్ఛ కరువుగుణంగా పని నిర్ణయించే విధానాన్ని ప్రవేశపెట్టాలని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కాస్మాటిక్ సహాయాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ వర్కింగ్ జర్నలిస్టులు జరుపుతున్న పోరాటానికి కార్యవర్గం తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది. పంజాబు, కేంద్ర ప్రభుత్వాలు తోడ్కం చేసుకోవాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

కేరళలో మానసిక చికిత్సా కేంద్రాలు

కోజికోడ్, డిసెంబర్ 10

కేరళలోని అన్ని జిల్లాల్లోనూ, తాలూకా ముఖ్య పట్టణాల్లోను మానసిక చికిత్సా కేంద్రాలు ప్రారంభించే మౌలిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎన్. కె. కృష్ణన్ నేడిక్కడ తెలియజేశారు.

రెండురోజులపాటు జరిగిన జిల్లాకార్యదర్శుల సెమినార్ హాస్పిటల్ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాన్ని ప్రారంభిస్తూ మంత్రి పై విషయం తెలియజేశారు.

మద్రాసులో పత్రికా ఉద్యోగుల ప్రదర్శన

మద్రాసు, డిసెంబరు 10

వేతనాలలో తక్షణమే 30 శాతాన్ని శాశ్వతాధారంగా పెంచాలని నేడు కోర్కెల దినం సందర్భంగా మద్రాసులోని పత్రికా ఉద్యోగులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా అఖిలభారత పత్రికా ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ దీనదయాళ్ అధ్యక్షతన సభ జరిగింది.

కరువుభత్యాన్ని పునర్వ్యవస్థీకరించడానికి ఏకవ్యక్తి కమిషన్‌ను నియమించాలని సభ తీర్మానించింది.

సమర్పణ ఉద్యోగుల పోరాటానికి, సంఘటిత పత్రికా ఉద్యోగుల పోరాటానికి సభ తన సంఘీభావాన్ని వ్యక్తం చేసింది

హైదరాబాద్‌లో

హైదరాబాద్, సికింద్రాబాదులోని వర్కింగ్ జర్నలిస్టులు వివిధ పత్రికా కార్యాలయాల ఎదుట తమ కోర్కెల పాదానికు ప్రదర్శనలు జరిపారు.

వరదలవల్ల తమిళనాడులో భారీ నష్టాలు

మద్రాసు, డిసెంబరు 10

ఇటీవల సంభవించిన తుపానువల్ల తమిళనాడులోని దక్షిణ జిల్లాలు, సేలం, కోయంబత్తూరు, తిరుచినాపల్లి జిలాలలో పంటలకు, ఆస్తులకు, కమ్యూనికేషన్లకు తీవ్ర నష్టం సంభవించింది.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ యస్. రామచంద్రన్ తుపానుతగుర్తైన ప్రాంతాలలో పర్యటించిన అనంతరం పై విషయాన్ని తెలియజేశారు.

వరద సహాయక కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయవలసిందిగా కేంద్రాన్ని కోరనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలియజేశారు.

మద్రాసు, తిరువన్నామలై, మధ్య రైల్వే రాకపోకలకు గత ఆదివారం రోజుకూడా ఎప్పటికీ అంతరాయం ఏర్పడుతోంది. ఈ మార్గంలో అనేకచోట్ల ట్రైన్‌మార్గానికి గండ్లుపడ్డాయి. రామన్న 48 గంటలలో రైళ్ళ పునరుద్ధరణ సాధ్యంకాదని రైల్వే అధికారులు తెలియజేశారు.

వెల్లూరు, పాలక్కాడ్, చిన్నార్, నడుపడం వరకుగా మద్రాసు-పెల్లపురం మధ్య కోఆర్డినేషన్ పూర్తిగా దెబ్బతిన్నది.

దక్షిణ ఆర్కాట్ జిల్లాలో వరదలలో చిక్కుకొని పోయినవారికి ఆహారం సరఫరా చేసేవిధంగా రెండు హెలికాప్టర్లను ప్రవేశపెట్టారు.

పుదుచ్చేరిలో పలు ప్రాంతాల జలమయం

పుదుచ్చేరి, డిసెంబరు 11

పాలనూర్ డామ్ నుండి పెద్ద ఎత్తున నీరు వదలడంతో పుదుచ్చేరిలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.

వందలాది ప్రజలు నిర్వాసితులయ్యారు.

పుదుచ్చేరి అధికారులు ప్రజలను మరక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

పుదుచ్చేరిలో గత నాలుగురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

46 మంది మృతి

విమాన ప్రమాదంలో

చికాగో, డిసెంబరు 8

నేడిక్కడ జరిగిన విమాన ప్రమాదంలో 46 మంది మృతి చెందారు.

విమానాశ్రయంలో దిగేందుకు ప్రయత్నిస్తున్న విమానం విమానాశ్రయానికి 55 కిలోమీటర్ల దూరంలోగల ఒక ఇంటిని ఢీకొని ప్రమాదానికి గురయింది.

అంతర్జాతీయ సమస్యలకు విస్తృత ప్రచారం

కలకత్తా, డిసెంబరు 10

త్వరలో ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా, జాతీయ, రాష్ట్ర స్థాయిలలో అంతర్జాతీయ సమస్యలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు.

పశ్చిమబెంగాల్ పి. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసూన్‌బసు దాస్‌మున్షీ నేడిక్కడ విలేకరులతో పైవిషయం చెప్పారు.

ఇంగ్లాండ్‌తో మైత్రి, బారత్-సోవియట్ ఒప్పందం, విమ్లా ఒప్పందం, నియంత్రణ రేఖల పోరాటానికి సంఘీభావం వగైరా సమస్యలపైనే కాక, సామాజికాంశాల పట్టికపై కూడా ప్రధానంగా ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కేరళలోని నీవాకర్ రేవుకు ప్రారంభోత్సవం

క్విలన్, డిసెంబరు 10

విన్న రేవుకు అభివృద్ధి విషయమై తమ అభిప్రాయాలను వివరించి తమిళికి తెలియజేయవలసిందిగా కేంద్ర షిప్పింగ్, రవాణాశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఓం మెహతా నేడిక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడికి సమీపంలో ఉన్న నీవాకర్ రేవును ప్రారంభిస్తూ మంత్రి పై విజ్ఞప్తి చేశారు.

ఈ రేవు పూర్తయితే మత్స్యపరిశ్రమకు దోహదకారిగా పనిచేస్తుందని ఈ ప్రాంత దోర్నల నభకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు.

జాతీయ బ్యాంకుల కర్తవ్యం

శ్రీ పాయ్ వివరణ

హుబ్లీ, డిసెంబరు 10

దేశంలో పట్టి వ్యాపారుల దోపిడీని అంతమొందించేందుకు జాతీయం చేయబడిన బ్యాంకులు తగిన తర్ఫీదు తీసుకొనవలసిన రైల్వే మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

పైవేట్ పట్టి వ్యాపారం పున్నంత కాలం, బ్యాంకుల జాతీయకరణ లక్ష్యం నెరవేరలేదని సూచిస్తుంటుందని చెప్పారు.

హుబ్లీ బ్యాంకర్స్ క్లబ్‌లో ఆయన నేడు ప్రసంగించారు.

ప్రజలు పట్టి వ్యాపారుల వద్దకు వెళ్ళకుండా బ్యాంకులు అప్పులు మంజూరు చేయాలని కోరారు.

షావాలెస్ కంపెనీ సిబ్బంది ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 9

షావాలెస్ కంపెనీని ఒక నిర్దేశయానికి అమ్మజూపుతున్నందున నిరసనగా ఇక్కడ మల్కాజిగిరిలోని షావాలెస్ కంపెనీసిబ్బంది నిన్న ఇక్కడ ప్రదర్శన జరిపారు.

ఈ చర్యకు నిరసనగా జరుగుతున్న సంయుక్త కార్యాచరణకు యిది ప్రారంభమని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణ, స్టాఫ్ ఆఫీసర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ గణపతిరావులు అన్నారు.

అత్యధిక వాటాలు ఈ కంపెనీలో శ్రీ కల్యాణరామకు వున్నాయి. 31 శాతం వాటాలుగల ఆర్. బి. షా కు ఈ కంపెనీని అమ్మటానికి పూర్తి ఏర్పాట్లు జరిగాయని, ఇదే జరిగిన ఎడంలో కార్మికుల ప్రయోజనాలు తగిన ప్రయోజనాలు దెబ్బతింటాయని వారు పేర్కొన్నారు.

అఫ్ఘనిస్థాన్ రాజకుమారుడు రాజస్థాన్ పర్యటన

జైపూర్, డిసెంబరు 10

అఫ్ఘనిస్థాన్ రాజకుమారుడు అహ్మద్ షా, ఆతని భార్య 3 రోజులపాటు రాజస్థాన్‌లో పర్యటించడానికి నేడిక్కడికి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ గవర్నర్ జిగీంద్రసింగ్‌లు వారికి సంగానేర్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

వారు రేపు ఉదయపూర్ వెడతారు.

డిసెంబర్ 12 న బంగ్లాదేశ్ బయలుదేరి వెళతారు.

తుపాను బాధిత ప్రాంతాలకు రు1కోటి మంజూరు

తమిళనాడు ప్రభుత్వం చే

మద్రాసు, డిసెంబరు 11

తుపాను, వరదలకు గురైన ప్రాంతాల్లో సహాయకార్యక్రమాలు ప్రారంభించేందుకు తమిళనాడు ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు శాసన సభలో పై విషయం ప్రకటించారు.

సహాయక కార్యక్రమాలకు మొత్తం రు 3 కోట్లు అవసరమవుతుందని, ఇందులో గాను ఆర్థిక సాయం చేయవలసిందిగా కేంద్రాన్ని కోరుతామని ఆయన తెలిపారు. నిన్న ఇక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ రామన్‌తో ఈ సమస్యపై చర్చించామని కూడా చెప్పారు.

తుపాను వరదల్లో మునిపోయిన ఇళ్ళకు రీపేరుచేసే మొత్తాన్ని 40 నుంచి 80 శాతం రు. 1000 వరకు పంపాలుంచే వస్తువులు తడిసిపోయిన రైతులందరికు రు. 2 నేత మంజూరు చేస్తామని శ్రీ కరుణానిధి చెప్పారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పసిపిల్లలను పరిరక్షించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందని తుపాను, వరదలు సంభవించిన ప్రాంతాలకు శిస్తు రెమిషన్, పిటిషన్ రెమిషన్ ప్రకటిస్తామని చెప్పారు.

పశువులు కోల్పోయిన వారికి అప్పులు ఇస్తారు.

తుపాను, వరదలమూలంగా సంభవించిన నష్టంవివరాలపై అధికారిక అంతర్జాతీయ తమిళనాడు రెవిన్యూబోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వం కోరింది. ఆనకట్టలకు, చెరువు కట్టలకు పడిన గండ్లను వెంటనే పూడ్చేందుకు సంబంధించి పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ అధికారులకు ఆదేశాలిచ్చారు

సినిమా ప్రకటనలు తప్పక చూడండి

నాగభూషణం సమర్పించు ప్రజా నాయకుడు

ఇల్లు-ఇల్లాలు

నేడే చూడండి! అన్నికేంద్రములలో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న అపూర్వ ఆత్మీయత్రయి విచిత్రబంధం కలర్ మనకలర్

నేడే చూడండి! శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్ పాపం పసివాడు సోస్టమన్ కలర్ లక్ష్మీఫిలిం

21 కృష్ణ సహితులు జయప్రద విక్టర్ కరు పండంటి కాపురం

నన్ను తెలిసిన తప్పక చూడండి! నేను ఎం.ఎల్.ఏ ఏకామ్రేశ్వరరావుని బుద్ధుడు, గాంధీ పుట్టినదేశంలో పుట్టిన వాణ్ణి! ప్రజాసేవకై బ్రతుకుతున్నవాణ్ణి! మీకే సమస్యలున్న- నన్ను కలుసుకోండి!! మనమోహన్స్ ప్రెస్టిజ్ చిత్రం కలిసిమెలిసి కలిసిమెలిసి లక్ష్మి ఫిలిం రిలీజ్

"దొరబాబు" రామదయాల్ సమర్పించు. అతిత్వరలో విజయులలిత వస్తోంది! దోపిడీ దొంగల్జాగ్రత్త!! జాగ్రత్త!! విజయులలిత రూపేష్‌కుమార్ బిందు పెంకిసత్రం: అల్లరి కుర్రాళ్ళు సహకారం: సహకార్ జగ్ మోహన్ బాజీగర్ రాజశ్రీ రిలీజ్ కలర్ మనకలర్

నువ్వు తెలివైనవాడివి కాదు నువ్వు ఆలోచించు నువ్వు పెళ్ళి చేసుకున్నావు... మీ అత్తవారమైనా కట్నం ఇచ్చారా.... ప్రాంసరీ నోటేమైనా రాశారా....! హాయిగా కాపురం చేస్తున్నావు! నువ్వయ్యా అదృష్టవంతుడివి....! ఖర్చులకోసం. కొడుకుని కోడల్ని దూరంచేసే డబ్బు మనిషికి బుద్ధి ఎలా వచ్చింది?

కుటుంబ సమేతంగా పలుసార్లు చూడతగిన చిత్రం! బడిపంతులు నిర్మాత: పి. పేరాజు దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి, B.A.

ఆర్మీలోనికి అపరెంటిస్ రిక్రూట్‌మెంట్

ఈ క్రింద పేర్కొనబడిన ట్రేడులలోనికి అపరెంటిస్‌గా - ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీర్స్ కోర్సులోనికి రిక్రూట్‌మెంట్ చేసుకొనబడును:

(ఎ) ఆర్మేచర్ (బి) ఎలక్ట్రిషియన్ (సి) ఫిట్టర్ (డి) ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ (ఇ) టెలికమ్యూనికేషన్ మెకానిక్ (యఫ్) అస్సర్ (జి) వెహికల్ మెకానిక్

శిక్షణాకాలం: అప్రెంటిస్ ట్రైనింగ్ స్కూలు, ఇ యం ఇ. పోపాల్‌లో మూడు సంవత్సరాలు (6 నెలలు బోనస్‌గా 6 అలవెన్సులు)

వయోపరిమితి: 1973 మార్చి 30 నాటికి 15 - 17½ సంవత్సరాలు.

ప్రమాణములు: ఎత్తు 152 సెం. మీ; బరువు కనీసం 41 కిలోలు, గ్లాసులు లేకుండా మామూలు చూపుకలిగి ఉండాలి

విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైనది లేక ఎక్కువ (ఇంగ్లీషు, మేథమెటిక్స్, సైన్స్‌లో)

శిక్షణ: ఇంగ్లీషు, మేథమెటిక్స్, సైన్స్‌లలో ఎంట్రెన్స్ పరీక్ష అన్ని బోర్డు / ప్రాంతి రిక్రూటింగ్ ఆఫీసులు / ఇ యం ఇ సెంటర్లు / యస్ ఏ ఏ గ్రూపు వర్కర్స్ / గ్రూపు క్వార్టర్లు లో 1973 జనవరి 3, 5 తేదీల మధ్య జరుగును. పేద మెట్రిక్, సైన్స్‌లలో పాస్ ఇంగ్లీషులేక హిందీలో జరుగును. శిక్షణలో అభ్యర్థులు ఎవరోర్డ్‌మెంటుకు చివరి శిక్షణకు ముందు అప్టిట్యూడ్ టెస్ట్ ఇంటర్వ్యూ మరియు మెడికల్ పరీక్షలకు కమాండెంట్, అప్రెంటిస్ ట్రైనింగ్ స్కూలు, ఇ యం ఇ, పోపాల్ వారి ముందు హాజరు కావాలి. ఎంట్రెన్స్ పరీక్ష కేంద్రం నుండి స్కూలుకు, అంగీకరించబడిన వారికి తరిగి వెళ్ళడానికి కన్వేయన్స్ ప్రయత్నము మే యిస్తుంది.

జీతము, అలవెన్సులు: (ఎ) శిక్షణా కాలంలో (i) 1, 2 ఉరమ్స్ నెలకు రు 60 లు (ii) 3, 4 ఉరమ్స్ నెలకు రు. 82 లు. (బి) ప్రేమ్/కేడరి యొక్క క్లాసు 4, 3 స్టాండర్డ్ కు శిక్షణకు సంబంధించి శిక్షణపొందిన విద్యార్థులుగా పరిగణించబడును (సి) కేంద్ర, మెడికల్ పొదుపుకొరకు అవసరాలు రేషను, బట్టలు, వసతి, జాకెట్, ఎలక్ట్రికల్, కవర్ సెట్స్, టి. ఎ. & డి. ఎ. ఆర్మీలోనికి రిక్రూట్ చేసుకొన్న వారికి వర్తించినట్లు యివ్వబడును.

ఎంట్రెన్స్ పరీక్ష ఫీజుల్ ఇతర వివరాలు దోసర్/ప్రాంతి రిక్రూటింగ్ ఆఫీసులు/ ఇ యం ఇ సెంటర్లు, యస్ ఏ ఏ గ్రూపు వర్కర్స్ గ్రూపు హెడ్‌క్వార్టర్లవద్ద లభించును. అభ్యర్థులు ఈ ఆఫీసులలో సంప్రదించి ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు చేయాలి. అర్హ హెడ్‌క్వార్టర్లకు లేక కమాండెంట్, అప్రెంటిస్ ట్రైనింగ్ స్కూలు, ఇ యం ఇ, పోపాల్ వారికే దరఖాస్తులు స్వీకరించబడవు. davp 72/468

భారతవైమానికదళం, టెక్నికల్ ట్రేడ్స్‌లో రిక్రూట్‌మెంట్

టెక్నికల్ ట్రేడ్స్ ఎయిర్ మెన్‌గా తరగతి అభ్యర్థులను ఎన్నికచేసే రిక్రూటింగ్ కార్యక్రమం

తేదీ	సమయం	ఎక్కడి మరియు ఇంటర్వ్యూ జరుగు స్థలం
19.12.1972 (మంగళవారం)	08.00 గంటలకు	ఎయిర్ కోర్టు రిక్రూటింగ్ ఆఫీసు, సికింద్రాబాదు, బొమ్మనపల్లి వద్ద, హైదరాబాద్-500019 (ఆం. ప్ర)

అర్హత: (ఎ) ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందివుండాలి (బి) వయస్సు. అభ్యర్థులు 1.8.53 ముందు గా 19.12.56 తర్వాత జన్మించినవారు అనర్హులు.

విద్యార్హతలు: సైన్స్, కెమిస్ట్రీ, మాథమెటిక్స్‌లో మెట్రిక్యులేషన్/ హైయ్యర్ సెకండరీ/యస్. యస్. సి/యస్ యస్. యల్ సి. ఈ విద్యార్హతతో పాటు ఐ. టి ఐ లేదా సాంకేతిక శిక్షణ పొందినవారికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. ఇంగ్లీషు బాగా తడవగలిగి, మాట్లాడగలిగి వుండటం అవసరం. పాఠశాల విద్య పరీక్షలో లెక్కలు, సైన్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషులలో ఎక్కువ మార్కులు పొందినవారికి ప్రాముఖ్యత యివ్వబడుతుంది.

కనీస శారీరక ప్రమాణాలు: (ఎ) ఎత్తు: 152.40 సెంటీమీటర్లు (5') (బి) బరువు: 47.67 కేజీలు (105 పౌండులు). (సి) రొమ్ము: 78.20 సెంటీమీటర్లు (30") ఊపిరి పీల్చిన సమయంలో 81.28 సెంటీమీటర్లు (32") వరకు, వినగలగటం, సాధారణ ఆరోగ్యం మామూలుస్థాయిలో వుండాలి చెవులకు భంగం వుండరాదు

వేతనం మరియు అలవెన్సులు

శిక్షణాకాలంలో	శిక్షణ అనంతరం
స్టయిపండ్ మరియు అలవెన్సులు నెలకు రు. 148, ఆహారం, వసతి, వస్త్రాలుఉచితం	బేసిక్ వేతనం మరియు అలవెన్సులు నెలకు రూ. 209, ఆహారం, వస్త్రాలు మెడికల్ సదుపాయం ఉచితం. మాస్టర్ వారంట్ ఆఫీసర్ వరకు ప్రమోషన్ అయిన తరువాత నెలకు రు 518/-

సర్వీసు మరియు బంధనాలు: 15 సంవత్సరాల రెగ్యులర్ సర్వీసు, తర్వాత 6 సంవత్సరాల రిజర్వు సర్వీసు, 55 సంవత్సరాల వయస్సువరకు పొడిగించబడ్డ.

సెలవు సౌకర్యాలు: 60 రోజుల వార్షిక సెలవు, 30 రోజుల క్యాజువల్ సెలవు, సర్వీసు అవసరాలమేరకు సెలవు వుంటుంది. రైల్వే వారంట్ మరియు ప్రయాణ సౌకర్యాలు ఉచితంగా వుంటాయి

అవసరమగు సర్టిఫికేట్లు: (ఎ) విద్యాబోర్డు ఒరిజినల్ సర్టిఫికేట్లు (మెట్రిక్ / యస్ యస్ సి. / యస్. యస్. యల్. సి / హెచ్. యస్. సి) మరియు మార్కులు షీట్ / మార్కుల మెమోరాండం. (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ అమోదించబడవు (బి) గజిటెడ్ ఆఫీసర్ / హెడ్‌మాస్టర్ / సర్పంచ్ వంతకం కలిగిన గత ఆరు నెలలో ప్రవర్తనా సర్టిఫికేట్ (సి) ఆంధ్రప్రదేశ్‌కు చెందని యితర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు యీ క్రింది సర్టిఫికేట్లను సమర్పించాలి (I) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తే ఆ మేరకు కార్యాలయం లేదా యూనిట్ అధికారుల నుండి పొందిన సర్టిఫికేట్. (ii) ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతంగా నివాసం ఏర్పరచుకుంటే ఆ మేరకు ఎస్‌క్లాస్ మాజిస్ట్రేట్ నుండి సర్టిఫికేట్

గమనిక: పైన పేర్కొన్న సర్టిఫికేట్ల ఒరిజినల్స్‌ను సమర్పించకపోతే పరీక్షలకు హాజరయ్యేందుకు అభ్యర్థులకు అనుమతి యివ్వబడదు. (2) అభ్యర్థులు ఒకసారి హాజరై ఎన్నిక కాకపోతే, మరొకసారి పరీక్షకు హాజరైన తేదీ తర్వాత మూడు నెలలు గడిచిన తరువాతనే తిరిగి హాజరుకావాలి.

ఎన్నిక: పాంకేతిక ట్రేడ్‌లలో ఎన్నిక అభ్యర్థి ప్రతిభ, అభిరుచిపై ఆధారపడివుంటుంది. రిక్రూటింగ్ కార్యాలయంలో నిర్వహించబడే వివిధ పరీక్షలలో పెట్టబడియే అభ్యర్థి ప్రతిభను యిందుకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. రిక్రూటింగ్ స్థలంలో మామూలు ఎత్తిక్షలు, వైద్యపరీక్షలు 8 నుండి 10 రోజులవరకు జరుగవచ్చు. అభ్యర్థులు పరీక్షలలో ప్రావీణ్యం పొందినట్లయితే పాస్, ఫ్యాక్ టేపిన లంచ్ / టిఫిన్‌లు తెచ్చుకోవాలి. లాడ్జింగ్, బోర్డింగ్ సౌకర్యాలను అభ్యర్థులే ఏర్పాటు చేసుకోవాలి. మొదటి రోజున అంగీకరించబడిన అభ్యర్థులను మూడవ తరువాత రోజులలో పరిక్షించడం జరుగుతుంది. davp—682 (413)/72

టి. ఎన్. సి. సి. అధ్యక్షులుగా శ్రీ రామయ్య ఎన్నిక

మద్రాసు, డిసెంబరు 10

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ వి. రామయ్య ఎన్నికయ్యారు

శ్రీ రామయ్యకు 179 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసిన శ్రీ టి రామమూర్తికి 75 ఓట్లు, శ్రీ యస్ యల్. కృష్ణమూర్తికి 21 ఓట్లు వచ్చాయని రిటర్నింగ్ ఆఫీసరు తెలియజేశారు.

శ్రీ రామయ్య పేరును కేంద్ర పారిశ్రామిక రాష్ట్రాభివృద్ధి మంత్రి శ్రీ వి. మద్రప్పాణ్యం ప్రతిపాదించారు

సోవియట్ కళాకారుల బృందం హైద్రాబాద్‌రాక

హైదరాబాద్, డిసెంబరు 9

సోవియట్ యూనియన్ (హెల్డ్రాయియన్ రి